



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 6 మే 2025 పేజీలు 11


## చందాబాగ్ రహదారిలో ఏరులా పారిన డ్రైనేజీ నీరు

### చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజల వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్ ప్రధాన రహ దారిలో గత కొద్ది రోజుల నుంచి డ్రైనేజీ నీరు ఏరులా పొంగి పొర్లుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. చందాబాగ్ నుంచి క్లాసిక్ ఫంక్షన్ హాల్ వరకు మెయిన్ రోడ్ మీద డ్రైనేజీ నీరు చేరడంతో భరించలేని దుర్వాసన వ్యాపించి స్థానిక ప్రజలు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చారిత్రాత్మక మౌలాలి దర్గాకు వెళ్ళా లంటే ఇదే రహదారి మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలోనే మసీదులు, ఆల యాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. దీంతో ప్రతి రోజు చందాబాగ్ మీదుగా ఇటు మౌలాలి చౌరస్తా, షఫీ నగర్, అటు గాంధీనగర్, గాయత్రీ నగర్, ఏఎస్ రావు నగర్ తదితర ప్రాం తాలకు వేలాది మంది ప్రజలు తమ పనులు నిమి త్తం రాక పోకలు సాగిస్తుంటారు.


మిగతా 2లో







# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ప్రజావాణి లో వచ్చిన పిర్యాదుల పై ప్రత్యేక దృ్షెష్టి సారించాలని డిప్యూటి మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం జి హెచ్ ఎం సి హెడ్ ఆఫీస్ లో నిర్వహించే ప్రజావాణి లో పాల్గొని విన్నపాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం కోసం సంభందిత అధికారులకు ఆదేశిం చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.... ప్రజల నుండి పలు సమస్యలను సాధ్యమైన మేరకు సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అడిషనల్ కమీషనర్ అనురాగ్ జయంతి , రఘుప్రసాద్, వేణుగోపాల్ చంద్రకాంత రెడ్డి, పంకజ గీతా రాధిక, టౌన్ ప్లానింగ్ అడిషనల్ సీసీ పి లు వీరన్న ప్రదీప్ ప్రజల నుండి


మిగతా 2లో





# ఎమ్మెల్యే మైనంపల్లి ఆధ్వర్యంలో సంవిధాన్ బచావో బైక్ ర్యాలీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆల్వాల్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి వి.బి.ఆర్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ లు, టీపీసీసీ కార్యదర్శులు, అబ్జర్వర్స్, కోర్డినేటర్స్, డివిజన్,బ్లాక్ అధ్యక్షులు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. సంవిధాన్ ర్యాలీలో భాగంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి ముందుకు సాగారు. అనంతరం వి.బి.ఆర్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటు చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఎఐసిసి సెక్రటరీ విశ్వనాధ్ హాజరయ్యారు. ఈ సందర్బంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జై బాపు.. జై భీమ్.. జై సంవిధన్ కార్యక్రమంలో భాగంగా సంవిధాన్ బచావో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గం సమావేశంలో మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ ఆశయ సాధన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నుండే మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జ తోటకూర వజ్రెష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి ఇంచార్జ బండి రమేష్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, శోభరాణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి, వున్నరెడ్డి కోర్డినేటర్ ఉస్మా షాకీర్, అబ్జర్వర్స్ దుర్గం భాస్కర్, పారిజాత నర్సింహా రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి, బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సి సెల్, ఎస్టి సెల్ డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు, మున్సిపల్,పట్టణ అధ్యక్షులు, మాజీ కార్పొటర్స్, మాజీ సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతోనే బంగారు భవిష్యత్తు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని, విద్యార్థి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాలలో శ్రీచైతన్య హైస్కూల్ లోని 27 మంది విద్యార్థులకు 550 పైన మార్కులు సాధించడంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ కనబరిచిన మహమ్మద్ సుహాన్, హిమాన్సు, కీర్తన అనే విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మెడల్స్ ను బహుకరించి విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాదు, ఆ లక్ష్యాలను చేరుకునే విధంగా చదువులో రాణించినవుడు భవిష్యత్తు బంగారుమయంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సంవిధాన్ బచావో ర్యాలీలో నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన, మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో ఏఐసిసి సెక్రెటరీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జ్ విష్ణునాథ్ ముఖ్య అతిధిగా నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం, జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆల్వాల్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి వి.బి.ఆర్ వరకు సంవిధాన్ బచావో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్లు బండ్రు శోభారాణి, ఉజ్మాశాకిర్, పారిజాత నరసింహ రెడ్డి, దుర్గం భాస్కర్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ కోలన్ హనుమంత్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ బండి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని గాంధీనగర్ లో సోమ వారం ప్రారంభమైన సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షు డు మోనార్ భాగ్యానంద్ రావు, సీనియర్ నాయకులు అమీనుద్దీన్, ఆదినారాయణ ముదిరాజ్, వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగ్ రావు, సంతోష్ గుప్తా, సాధిక్,గౌలీకర్ దినేష్, బాలస్వామి, నవాబ్, సిలుముల కిరణ్, రాందాసు నాగరాజు, మదన్ మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించండి

**మొదటి పేజీ తరువాయి :** విన్నపాలను ను స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ... నగర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారం కోసం వినతులు పై వెం టనే స్పందించి పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశి ంచారు. జి హెచ్ ఎం సి వ్యాప్తంగా మొత్తం 171 దరఖాస్తులు వచ్చాయని అందులో టౌన్ ప్లానింగ్ విద్యుత్ దీపాలు, తదితర సమస్యల పై ప్రజలు విన్నపాలను అందజేశారు. హెడ్ ఆఫీస్ లో మొత్తం 75 విన్నపాలు రాగా అందులో 70 దరఖాస్తు లు రాగా టెలిఫోన్ ద్వారా 5 విన్నపాలు వచ్చాయి అన్ని జోనల్ తో కలిపి 96 విన్నపాలు స్వీకరించారు. సికింద్రాబాద్ జోన్ లో ,30 విన్నపాలు రాగా, చార్మినార్ జోన్ లో 2 , ఎల్ బి నగర్ 11, కూకట్ పల్లి 32, ఖైరతాబాద్ 03, శేరిలింగంపల్లి జోన్ లో 18 విన్నపాలు స్వీకరించారు. ఈ సమావేశంలో చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, యు బి డీ డైరెక్టర్ వెంకటేశ్వర్ , వాటర్ వర్క్స డి జి ఎం సాయి రమణ, విద్యుత్ శాఖ ఇంచార్జ్ యస్ ఈ మమత, హౌసింగ్ ఈ ఈ పి వి రమణ, రాజేశ్వర్ రావు, ఎస్టేట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# చందాబాగ్ రహదారిలో ఏరులా పారిన డ్రైనేజీ నీరు

**మొదటి పేజీ తరువాయి :**

కాగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో కారణంగా మురికి నీరు మెయిన్ రోడ్ పైకి చేరుతుండటంతో ప్రజలు గత్యంతరం లేక ఈ రోడ్డు మీద నుంచే ప్రయాణం చేస్తున్నారు. మురికి నీటి దుర్గంధాన్ని భరించలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహన దారులు వాహన వేగం అదు పు తప్పి, ఈ డ్రైనేజీ మురికి నీటిలో పడి గాయాల పాలవుతున్నారు. తరుచూ మురికి నీరు ఇళ్ల ముంగిట చేరుతుండటం వల్ల దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువ అవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశా రు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారిపై పొంగిపొర్లు తున్న డ్రైనేజీ నీరు అదుపుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మె



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలనీ సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెను చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఏన్డియే ప్రభుత్వం కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకొన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు 5 సంవత్సరాలు ఆలస్యమైన, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేకంగా విధానాలను తిప్పికొట్టాలని మే 20వ తేదీన జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలనీ పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# అంజలి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు, విప్లవోద్యమ సంస్కృతిక సేనాని కామ్రేడ్ అరుణోదయ రామారావు 6వ వర్ధంతి సందర్భంగా మార్క్స భవన్, విద్యానగర్ హైదరాబాద్ లో తన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు జి అనసూయ, శ్రీనివాస్, అరుణ, అనురాధ , పి మహేష్, నాగరాజు, మందా నవీన్, శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు ఎస్కే ఆసిఫ్, గౌతమ్, ఝాన్సీ, మాధవ్, తదితరులు పాల్గొన్నారు

## కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతులు మీదుగా 60 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మండల తహశీల్దార్ సీతారాములు, డిప్యూ టీ ఎమ్మార్వో శ్రీదేవి, ఆర్ ఐ, రెవిన్యూ సిబ్బం ది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఊపిరి తీసుకోవడమే కష్టమా?

**-ఆస్తమా ప్రభావం పెరుగుతోంది - మేల్కొనాల్సిన సమయం ఇది!**

**-డాక్టర్ భట్టు చైతన్య, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్**

**-అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ -వరల్డ్ ఆస్తమా డే 2025 ప్రత్యేక కథనం**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆస్తమా - ఒక శ్వాస సంబంధిత దీర్ఘకాలిక వ్యాధి. ఊపిరితిత్తుల శ్వాసనాళాలలో వాపు వల్ల, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 కోట్ల మందికి పైగా ప్రజలను ప్రభావితం చేస్తోంది. ఈ ఏడాది వరల్డ్ ఆస్తమా డే 2025 నాడు "ఇన్హేలర్ ప్రతి ఒక్కరికీ %-% శ్వాసకో శక్తి!" అనే థీమ్తో, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజలలో అవగాహన పెంచే పనిలో నిమగ్నమైంది.

ఇండియాలో మాత్రం వేగంగా పట్టిసుకుంటున్న ఈ వ్యాధి ముఖ్యంగా నగర ప్రాంతాల్లో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు పెరుగుతున్నదిగా వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఆస్తమా అంటే ఏమిటి?

ఆస్తమా అనేది శ్వాసనాళాల వాపు వల్ల కలిగే పరిస్థితి. ఈ వాపు వల్ల శ్వాసనాళాలు సంకుచితమవుతాయి, అవి ఆందోళనకు, ముక్కుతనానికి తావిస్తాయి. దాంతో వ్యక్తికి తేలిగ్గా ఊపిరి తీసుకోవడం కష్టంగా మారుతుంది.

ప్రధాన లక్షణాలు:

తరచూ దగ్గు (ముఖ్యంగా రాత్రిపూట) ఛాతీలో బిగుతు

ఆయాసం కలిగించే శ్వాస శబ్దంతో ఊపిరిపీల్చడం (విసిల్ లా శబ్దం

ఎందుకు పెరుగుతోంది? %-% నగరాల్లో ఆస్తమా బాధితుల పెరుగుదలకి కారణాలు

1. వాతావరణ కాలుష్యం: వాహనాల పొగ, పారిశ్రామిక వ్యర్థాలు, నిర్మాణ దుమ్ము వల్ల గాలి నాణ్యత చాలా తక్కువగా మారుతోంది.

2. ఇంట్లో కాలుష్యం: ఇంట్లో పెట్స్, తుప్పలు, ధూళి కణాలు, అగరబత్తీలు, పర్ఫ్యూమ్స్ వంటి వాటి వల్ల ఆస్తమా తీవ్రత పెరుగుతోంది.

3. ఆహారపు అలవాట్లు: ప్రాసెస్డ్ ఫుడ్, కలరింగ్ ఏజెంట్లు, డీప్ ఫ్రైడ్ ఫుడ్ వల్ల చర్మం, ఊపిరితిత్తులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

4. మరింత వేడి %-% వేడి గాలి: హైదరాబాద్ వంటి నగరాల్లో వేసవి తాపం 42కి సెంటీ గ్రేడ్ దాటి పోతుండటంతో వాయు కాలుష్యంలోని ఓజోన్ స్థాయులు పెరుగుతున్నాయి. ఇవి తిన్నగా ఊపిరి తీసుకోలేని పరిస్థితికి దారితీస్తున్నాయి. ఆస్తమా ఎప్పుడూ చలి కాలంలోనే వస్తుందా?

సాధారణంగా చలి, వర్షాకాలాల్లో ఆస్తమా తీవ్రత ఎక్కువగా ఉంటుందని నమ్మకం ఉంది. కానీ వేసవి రోజుల్లోనూ దీనికి ఛాన్స్ తక్కువేమీ కాదు. అత్యధిక ఉష్ణోగ్రత, పొడి వాతావరణం, దుమ్ము-ధూళితో కలిసిన గాలితో రోగుల ఆరోగ్యం మరింత క్షీణించుతుంది.

వార్నింగ్ సిగ్నల్స్ %-% దశలవారీగా ఆస్తమా లక్షణాలు :

1. ప్రారంభ దశ: అప్పుడప్పుడు వచ్చే దగ్గు, చిన్నగా తేలికపాటి శ్వాసకోశ ఇబ్బంది. 2. మధ్య దశ: రాత్రిపూట ఎక్కువగా దగ్గు రావడం, ప్రాకటన ఆయాసం. 3. తీవ్ర దశ: ప్రతి రోజు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వేగంగా అలసిపోవడం, ఇన్హేలర్ వాడకం తప్పనిసరి.

4. కంట్రోల్ దశ: రెగ్యులర్ చికిత్స లేకుంటే జీవితాన్నే ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి.

# శాంతి చర్చలు ప్రజల ప్రజాస్వామిక హక్కు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఉద్యమకారుల ,ఆదివాసీల హత్యాకాండకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, వైద్యులు, పత్రికా సంపాదలకులు శాంతి చర్చలు కొనసాగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నారని తెలంగాణ పౌర హక్కుల నేతలు తెలిపారు. సోమవారం ఈ మేరకు బషీర్ బాబు ప్రెస్ క్లబ్ లో పౌర హక్కులనేతుల మాట్లాడారు . మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని, కాల్పుల విరమణ పాటిస్తానని నెల క్రితమే ప్రకటన చేసిందన్నారు. కాని కేంద్ర ప్రభుత్వం స్పందించకుండానే నేటికి కూడా నరసంహారాన్ని ఎన్ కౌంటర్ రూపంలో కొనసాగిస్తూ ఉండటం బాధాకరమన్నారు. ఈ 16 నెలల కాలంలో 52 ఎన్కౌంటర్లలో 480 మందిని హత్య చేసిన స్థితి ఉన్నదన్నారు. ప్రజాస్వామిక దేశంలో ఒక బలమైన రాజ్యాంగం అమలు కావాల్సిన స్థితిలో ఇటువంటి హత్యాకాండలు ఉండకూడదం ఆందోళనకరమన్నారు. ఈ ప్రజాస్వామిక దేశంలో ఒక బలమైన న్యాయవ్యవస్థ కూడా ఉన్నది. నిన్ననే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా చర్చలు ఉండవు, ఆయుధాలు విడిచి లొంగిపోతేనే చర్చలు అని ప్రకటన చేశారు. ఇది కూడా పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమైన ప్రకటన. ఎందుకంటే నిన్నటి వరకు మావోయిస్టులది హింసా రాజకీయాలని ప్రచారం చేసిన ప్రభుత్వాలు నేడు ఆ మావోయిస్టులే చర్చలకు సిద్ధం, కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటిస్తే చర్చలు జరపకుండా హత్యాకాండను కొనసాగించడం అంటేనే ప్రభుత్వాలే హింసను నమ్ముకొని పాలన చేస్తున్నాయని అన్నారు. 2005 సల్వాజుడుం నుంచి ఆదివాసీల వేట కొనసాగుతూ ఉన్నది. నేటికి సుమారు 16000లకు పైగా ఎన్కౌంటర్ హత్యాకాండ కొనసాగింది. 2004లో వైఎస్ఆర్ ప్రభుత్వంతో పీపుల్స్ వార్ పార్టీ చర్చలు జరిపి 6 నెలల శాంతి కాలాన్ని ప్రజలకు అందించింది. చర్చల ప్రక్రియ ఎప్పుడు ముందుకు వస్తుందంటే ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఎన్ కౌంటర్ పేరుతో హత్యాకాండ కొనసాగించిన చోట చర్చలు ఒక ప్రజాస్వామిక హక్కుగా ప్రజల డిమాండుగా ముందుకొస్తాయి. ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్దంగా, రాజ్యాంగ బద్దంగా పాలన చేస్తూ శాంతి చర్చలను ప్రారంభించాలని కోరారు. కార్పొరేట్లకు ఖనిజ సంపదను అందించడానికి మన సైనిక బలగాలను ఉపయోగించుకోవాలని తెలియజేస్తూనే శాంతి చర్చలను కొనసాగించాలని పౌరహక్కుల సంఘంగా డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సురేష్ కుమార్, జక్క బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తమా వస్తే వ్యాయామం ఆపేయాలా?

**- నేడు అంతర్జాతీయ ఆస్తమా దినోత్సవం.. - డా.శుభకర్ నాదెళ్ల, కన్సల్టెంట్ క్లినికల్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్స్**



హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మారుతున్న జీవనశైలి, వాతావరణం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయి. వయసుతో సంబంధం లేకుండా ఆస్తమా వస్తుంది. నానాటికీ ఆస్తమా బాధితుల సంఖ్య పెరిగిపోతూనే ఉంది. ఈ వ్యాధితో మరణాలు కూడా సంభవించడం ఇప్పుడు కలవరపెడుతున్న అంశం. మన భారతదేశంలోనే 11 ఏళ్ల లోపు చిన్నారుల్లో నూటికి 5 నుంచి 15 మంది ఆస్తమా బారిన పడుతున్నారు.ఈ ఆస్తమా గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మే నెలలో మొదటి మంగళవారం నాడు అంతర్జాతీయ ఆస్తమా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆస్తమా గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఆస్తమా అంటే ఏమిటి? దీర్ఘకాలిక శ్వాససంబంధ రుగ్మతల్లో ఆస్తమా ఒకటి. దీనిని ఉబ్బసం అని కూడా అంటారు.మనం పీల్చే గాలి ఊపిరితిత్తు ల్లోకి వెళ్లడానికి, బయటకు రావడానికి వాయు నాళాలు ఉంటాయి. వివిధ కారణాల వల్ల కండరాలు వాచిపోవడం వల్ల నాళాలు సన్నబడతాయి. దాంతో గాలి ప్రవాహానికి ఆటంకంగా మారుతుంది. గాలి వేగంగా పీల్చడం, వదలడం ఇబ్బందికరంగా మారుతుంది. కాసేపు నడిచినా, ఏదైనా పని చేసినా కూడా ఆయాసం వచ్చేస్తుంది. గొంతులో ఈల వేసినట్టుగా శబ్దం వస్తుంది. ఛాతిలో బిగుసుకుపోయినట్లు అనిపిస్తుంది. ఈ రుగ్మత ఏ వయసు వారికైనా వస్తుంది. అయితే, చిన్నపిల్లలు, యుక్త వయసు వారి మీద ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఆస్తమా బాధితులు శారీరక వ్యాయామం చేయొద్దని కొందరు చెబుతుంటారు. కానీ, వైద్యుల సలహాతో వ్యాయామం చేయొచ్చు.ఆస్తమా ఎందుకు వస్తుంది? వాయుగొట్టాలు ఉబ్బడం వల్ల ఆస్తమా వస్తుంది. అయితే ఆ గొట్టాల్లో వాపు రావడానికి కారణమేంటన్న విషయం మాత్రం శాస్త్రవేత్తలకు కూడా స్పష్టంగా తెలియదు. కానీ ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితులతో పాటు వంశపారంపర్యమైన విషయాలు కూడా ఆస్తమా రావడానికి కారణమని భావిస్తున్నారు. చర్మ వ్యాధులు ఉన్న చిన్నారులకు ఆస్తమా వచ్చే అవకాశాలు ఎక్కువ. తల్లిదండ్రులు ఆస్తమా బాధితులు అయితే పిల్లలకు కూడా అది వచ్చే అవకాశం ఉంది.

## రాగి వైర్లు ఉపయోగించి తయారు చేసిన ఫ్యాన్లు ఉత్తమం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వేసవి వేడి పెరుగుతున్న నేపథ్యంలో, మన ఇళ్లలో, దుకాణాల్లో, పాఠశాలల్లో మరియు కార్యాలయాల్లో ఫ్యాన్లు మళ్లీ అవసరమవుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ఇప్పుడు అత్యంత వేడి మధ్యాహ్నాలు మరియు రోజంతా వేడిగా ఉంటున్నాయి, ఈ కారణంగా ఫ్యాన్లను ఇప్పుడు కాలానుగుణం%-%గా వాడే ఉపకరణాలుగా కాకుండా, ప్రతిరోజూ అవసరమైన ఓ ప్రాణాధారంగా మారాయి.కొన్ని సంవత్సరాల్లోనే పనితీరు తగ్గించే ఆధునిక ఫ్యాన్లతో పోల్చితే, పాత ఫ్యాన్లు ఎక్కువ కాలం పాటు నిలబడతున్నాయి %-% దీని వెనక రహస్యం, అవి ఉపయోగించిన మెరుగైన పదార్థాలే. నమ్మకమైన, ఇంధనాన్ని పొదుపుగా ఉపయోగించే శీతలీకరణ అవసరం పెరుగుతున్న నేపథ్యంలో, ఓ మంచి ఫ్యాన్ ఏది అన్న దానిపై మళ్లీ ఆలోచించే సమయం వచ్చింది.రాగికి అల్యూమినియంతో పోల్చితే సుమారు 39శాతం ఎక్కువ ఎలక్ట్రికల్ కండక్టివిటీ ఉంటుంది, ఇది విద్యుత్ బదిలీని మరింత సమర్థవంతంగా చేస్తుంది. దీని వల్ల మోటార్లో తక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది, ఫ్యాన్ మోటార్ మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది. దీనివల్ల రాగి వయరింగ్ ఉన్న ఫ్యాన్లు తక్కువ విద్యుత్ వినియోగించి ఎక్కువ సమయం పాటు నిరంతర చల్ల గాలిని అందిస్తాయి.రాగి వయరింగ్ ఉపయోగించి ఉత్పత్తి చేసిన ఫ్యాన్ల పనితీరు మరియు జీవితకాల ఖర్చుల గురించి, ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్, డిజియం-ఉజాల, ఆశిష్ మాల్వియా మాట్లాడుతూ, "రాగి యొక్క అత్యుత్తమ విద్యుత్ మరియు థర్మల్ కండక్టివిటీ సీలింగ్ ఫ్యాన్లు సమర్థవంతంగా మరియు నమ్మకంగా పనిచేసేలా చేస్తుంది, దీర్ఘకాలికంగా నిలిచే మన్నికను కలిగిస్తుంది. దీని వల్ల జీవితకాల వ్యయం తక్కువగా ఉండి వినియోగదారులకు ఎక్కువ విలువ లభిస్తుంది" అని చెప్పారు.ఈ లాభాల వలన రాగి వయరింగ్ కలిగిన ఫ్యాన్లు సాధారణంగా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ధృవీకరించిన 3-స్టార్ లేదా అంతకంటే ఎక్కువ రేటింగ్ ఉన్న మోడల్స్లో లభిస్తాయి. దీనికి భిన్నంగా, అల్యూమినియం వాయిరింగ్ ఉన్న ఫ్యాన్లు సాధారణంగా నాన్-స్టార్ లేదా 1-స్టార్ మోడల్స్లో లభిస్తాయి, ఇవి తక్కువ సమర్థవంతంగా ఉంటాయి. రాగి ఫ్యాన్లు సుమారు 35శాతం నుండి 60శాతంవరకు సమర్థవంతంగా ఉండి, సంవత్సరానికి 400 రూపాయల నుండి రూ . 500రూపాయల వరకు విద్యుత్ బిల్లుల్లో పొదుపు కలిగిస్తాయి.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S. No. 324 of 2025

Between:
Smt. Shabad Laxmi Narsamma ...Plaintiffs
AND
All concerned ..Defendants
To,
All Concerned

Please take notice that, the Plaintiffs have filed the above SUIT for declaration to declare them as legal heirs of late Sabad Veena Rani @ S. Veena Rani D/o. S. Shankaraiah who died on 09-05-2003 in respect of suit schedule property and the same has been posted on 09-6-2025. If any person(s) having any objection or claims, they may appear on 09-06-2025 at 10:30 AM before the Hon'ble Court, either in person or through advocate, otherwise the matter will be decided basing the documents available on record.

SCHEDULE PROPERTY

All that the piece and parcel of the bearing plot No. 63, admeasuring 269 Sq.Yds or 225 Sq. Mtrs in Survey No. 158, situated at Abdullapur Village, Hayathnagar Mandal (presently Abdullapurmet Mandal), Ranga Reddy District., and bounded by : North: Plot No. 62 South: 25' Wide Road East: Plot No. 64 West:40' Wide Road

\\ By order of the court \\
M/s. K. Surender Reddy, Advocates
Plot No. 31, Sushma Sai Nagar, Vanathalipuram, Hyderabad - 70
Cell : 9948092567

# గాంధీనగర్‌లో రూ 21 లక్షల జిహెచ్ఎంసి సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కొట్లాడి నిధులు తెచ్చి మౌలాలి అభివృద్ధి చేస్తున్న : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్**

**మీకు దమ్ముంటే 'ఎమ్మెల్యే నిధులు' తెచ్చి అభివృద్ధి చేయండి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మహత్మగాంధీ నగర్ లో సుమారు రూ 21 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తాను జీహెచ్ఎంసీ సమావేశాలలో సమస్యలను మేయర్, అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళి కొట్లాడి జీహెచ్ఎంసీ నుంచి నిధులు తీసుకుని వచ్చి, మౌలాలి డివిజన్ లోని పలు కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తునట్లు చెప్పారు.న్నారు. ఇదే కాలనీ,ఇదే వీధిలో గత ఏడాది యుజీడీ పనులను కూడా తానే పూర్తి చేశానని ఆమె గుర్తు చేశారు. గతంలో అప్పటి పాలకులు నిర్లక్ష్యం వల్ల మౌలాలి డివిజన్ అభివృాఎద్ధికి నోచుకోలేదని తెలిపా రు. ఈ నాలుగున్నర ఏళ్ళుగా తన హయం లో మౌలాలి డివిజన్ అభివృాఎద్ధి పథంలో పయనిస్తుంటే చూచి ఓర్వలేని కొందరు నాయకులు తగుదునమ్మ అంటూ కొబ్బరి కాయలు కొట్టడానికి వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నాయకులను ఉద్దేశించి ఆమె మాట్లాడు తూ...గతంలో ప్రజలు మీకు అవకాశం ఇచ్చారు. ఏదేళ్ళ పాటు మౌలాలి డివిజన్ అభివృాఎద్ధి చేయమని ప్రజలు అవ కాశం ఇస్తే, మీ స్వార్థం కోసమే పదవి కాలా న్ని వ్యర్థం చేశారని విమర్శించారు. ఈ పను లు అన్నీ కార్పొరేటర్ గా తాను చేయిస్తున్నా నని, నిజంగా మీకు దమ్ముంటే ఎమ్మెల్యే నిధులు తీసుకుని వచ్చి, మౌలాలి డివిజన్ లో అభివృాఎద్ధి పనులు చేయించాలని కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్య క్షుదు శివగౌడ్, జిల్లా నాయకులు లింగారావు, మహేష్, వీరేంద్ర,శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉబ్బసం కేసుల పెరుగుదల ఆందోళనకరం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్లో ఉబ్బసం కేసులు వేగంగా పెరుగుతున్నట్లు అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ కు చెందిన డాక్టర్ శ్రీనివాస్ జక్కా వెల్లడించారు. వాయుమార్గ వావు, సంకోచం కారణంగా కలిగే ఈ దీర్ఘకాలిక వ్యాధి దేశవ్యాప్తంగా తీవ్రంగా విస్తరిస్తోందని చెప్పారు. 2024 నాటికి 34.3 మిలియన్ల మందికి పైగా భారతీయులు ఉబ్బసం సమస్యతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఇది ప్రపంచ ఉబ్బసం బాధితుల్లో 13 శాతం వాటా అని తెలిపారు. మరణాల పరంగా చూస్తే, ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న ఉబ్బసం మరణాల్లో 46 శాతం భారతదేశంలోనే సంభవిస్తు న్నాయన్నది తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పిల్లలలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తున్నదని తెలిపారు. 014 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో దాదావు 10 శాతం మంది ఉబ్బసం లక్షణాలతో బాధపడుతు న్నారని గ్లోబల్ ఆస్తమా రిపోర్ట్ 2022 పేర్కొంది. నగర ప్రాంతాలలో, ముఖ్యంగా హైదరాబాద్లో, పీడియాట్రిక్ వైద్యులు తమకు వచ్చే చిన్నారులలో 2025 శాతం మంది శ్వాస సంబంధిత సమస్యలతో ఉంటున్నారని వెల్లడించారు. కౌమారదశలో ఉన్నవారిలో కూడా ఈ వ్యాధి కొనసాగుతుందని, హార్మోన్ల మార్పులు, ఒత్తిడి మరియు వాతావరణ పరిస్థితులు ఈ లక్షణాలను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయని అన్నారు. బాల్యంలో ప్రారంభమయ్యే ఉబ్బసం, వయోజన దశ వరకు కొనసాగుతుంది. తెలంగాణలో ముఖ్యంగా శీతాకాలంలో ఉబ్బసం కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, ఈ సీజన్లో 80 శాతం వరకు కేసులు ఇండోర్ అలెర్జీ మూలాల వల్ల సంభవిస్తున్నాయని తెలిపారు. ఇంటిలో దుమ్ము కణాలు, బూజు ముఖ్యమైన కారణాలుగా పేర్కొన్నారు.వాయు కాలుష్యమూ ఈ వ్యాధి వ్యాప్తిలో కీలకపాత్ర పోషిస్తున్నదని చెప్పారు. 2024 జనవరిలో ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రమైన స్థాయికి చేరడంతో, ఉబ్బసం మందుల అమ్మకాలు పెరిగాయని ఉదాహరణగా పేర్కొన్నారు. చికిత్సలు అందుబాటులో ఉన్నా, అవగాహన లోపం వల్ల రోగులు వాటిని పూర్తిగా ఉపయోగించుకోవడం లేదు. ఇన్హేల్డ్ కార్టికోస్టెరాయిడ్స్ లాంటి ప్రధాన చికిత్స పద్ధతులు ఉపయోగించేవారు 10 శాతం కన్నా తక్కువగా ఉన్నారని తెలిపారు. తీవ్రమైన లక్షణాలున్న వారికి దీర్ఘకాలిక బ్రోంకోడైలేటర్లు మరియు షార్ట్ యాక్టింగ్ బీటా అగోనిస్టులు వంటి మందులు సూచించబడుతున్నాయని చెప్పారు. ఇటీవలి జీవసంబంధిత చికిత్సలు (బయోలాజికల్స్) ఆశాజనకంగా ఉన్నా, అందుబాటులో కొన్ని పరిమితులు ఉన్నాయని అన్నారు. పర్యావరణ శుభ్రత, ఇంటి పరిశుభ్రత, అలెర్జీ మూలాలను నివారించడంపై దృాఎష్టి పెట్టాలని, ఎయిర్ ప్యూరిఫైయర్లు, సురక్షిత ఇంటి వాతావరణాన్ని కొనసాగించడం కూడా శ్వాసకోశ ఆరోగ్యానికి కీలకమని సూచించారు. ఇన్హేలర్ వినియోగంపై అపోహలు తొలగించడానికి ప్రభుత్వం, వైద్యులు ప్రజల్లో అవగాహన పెంచాలని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.

## మౌలిక వసతుల సమస్యలు ఉత్పన్నం కాకూడదన్నదే మా సంకల్పం - హబీబా సుల్తాన

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ప్రజలకు మౌలిక సదుపాయాలలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకూడదన్నదే కాంగ్రేస్ పార్టీ సంకల్పం అని బోరబండ డివిజన్ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో ఆమే సోమవారం పర్యటించి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలపై ఆరా తీసారు. ఇంటింటికి వెళ్ళి సమయానుసారము అందుతున్న త్రాగునీరు అలాగే రోడ్లు, డ్రైనేజి సమస్యలపై వారితో చర్చించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చుతూ కార్డుదారులకు రేషన్ షాప్‌లో ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఈ ఆవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని స్థానిక ప్రజలకు సూచించారు. అనంతరం రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియను హబీబా సుల్తాన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్ష్యులు



ఆనంద్ కుమార్, నేతలు గోగుల్ల వెంకటేష్ , జాన్ వెస్లీ, భరత్, మహేందర్ గౌడ్, నాగమణి, మహేశ్వరి గౌడ్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జై జవాన్ కాలనీలోని షట్టర్ల స్వాధీనం ఎప్పుడు?




కాప్రా, మేజర్ న్యూస్ : జై జవాన్ కాలనీలోని జీహెచ్ఎంసీకి చెందిన పది కమర్షియల్ షట్టర్లను ఎప్పుడు స్వాధీనం చేసుకుంటారని సమాచార హక్కు సాధన సమితి కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ ప్రజావాణికి ఫిర్యాదు చేశారు.ఇట్టి విషయాన్ని పలుమార్లు ప్రజావాణిలో పిర్యాదు చేయగా కమర్షియల్ కాంప్లెక్స్ షట్టర్లు జీహెచ్ఎంసీకి చెందినవని ఉన్నతాధికారులు గుర్తించి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారని తెలిపారు. కాప్రా జీహెచ్ఎంసీ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. ఇప్పటివరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడానికి గల కారణాలను తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ షట్టర్ల వల్ల జీహెచ్ఎంసీ ఇప్పటికే కోటి రూపాయల ఆదాయం కోల్పోయిందన్నారు

# పి.ఎల్.మాధురికి కెమిస్ట్రీలో పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని పి.ఎల్.మాధురి డాక్టరేట్ కు అర్హత సాధించారు. గోధుమ గడ్డి ఆకులను సహజ క్షయకరణ, క్యాపింగ్ ఏజెంట్ గా ఉపయోగించి మెటల్ ఆక్సైడ్ నానోకంపోజిట్లను సంశ్లేషణ ద్వారా నీటి కాలుష్య నివారణకు పర్యావరణ అనుకూల విధానాన్ని అన్వేషించడంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఫణి రాజా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ మాధురి చేసిన అత్యుత్తమ పరిశోధన స్థిరమైన శాస్త్రం,పర్యావరణ కాలుష్య నివారణకు గణనీయమైన సహకారాన్ని అందిస్తుందన్నారు. ఈ పర్యావరణ అనుకూల పద్ధతి ఫోటోకాటలిటిక్, యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో జింక్ ఆక్సైడ్-కార్బన్, కాపర్ ఆక్సైడ్, మాగ్నెటైట్-కార్బన్, నికెల్ ఆక్సైడ్ వంటి నానోకంపోజిట్లను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. నీటి శుద్ధి కోసం తక్కువ వ్యయంతో కూడిన, సమర్థవంతమైన నానోమెటీరియల్స్ అభివృాఎద్ధి చేయడానికి సేంద్రీయ వ్యవసాయ వ్యర్థాలను ఎలా సమర్థంగా ఉపయోగించవచ్చో ఈ అధ్యయనం వెల్లడిస్తుందన్నారు. డాక్టర్ మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనవు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరివర్తనాత్మక విద్యా ప్రయత్నాల ద్వారా పరిశోధన నైపుణ్యం, ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో గీతం ముందుకు సాగుతోందని తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఈ పథకం పేద ప్రజలకు కొండంత అండ - సీఎన్.రెడ్డి**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుందని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తెలిపారు. సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్, కార్మికనగర్‌కు చెందిన మణెమ్మ, కుల్సుంబీలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను సీఎన్.రెడ్డి సోమవారం లబ్ధిదారులుకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధ పడుతున్న పేద ప్రజలకు మెరుగైన చికిత్స లభించడానికి ఈ పథకం ఎంతో దోహతపడుతుందని పేర్కొన్నారు. రహ్మత్‌నగర్‌లోని సీఎన్.రెడ్డి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, స్థానిక కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఏఐ విభాగంలో నైపుణ్యం పెంచేందుకు డిజైనతాన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో గ్రాఫిక్ డిజైనింగ్, ఎడిటింగ్, క్రియేటింగ్ అంశాలతో 12 గంటల పాటు నిర్వహించిన డిజైన తాన్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బంజారాహిల్స్ ఓ హోటల్లో కోర్స్ విటా ఆధ్వర్యంలో జరిగిన ఈ డిజైనతాన్ లో పోర్టుఫోలియో బిల్డర్, జాబ్ సిమ్యులేషన్, క్విజ్ విటా లాంటి అంశాల్లో విద్యార్థులకు నైపుణ్యం కలిగిన నిపుణులు మెలకువలు నేర్పించారు. ఈ సందర్భంగా కోర్స్ విటా వ్యవస్థాపకుడు అర్జున్ వినయ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డిజైనింగ్ రంగంలో పోటీ జరగడం ఇదే మొదటి సారి అని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృాఎజనాత్మకతను తెలుసుకోవడంతోపాటు అందుబాటులోకి వస్తున్న కొత్త పరిజ్ఞానంపై అవగాహన కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

# ప్రజావాణిలో సమస్యలపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధి లోని వివిధ కాలనీలలో నెలకున్న ప్రజా సమ స్యలను పరిష్కరించాలని కోరారు. వివిధ అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సికింద్రాబాద్ జోన్ జాయింట్ కమిషనర్ జాయింట్ కమిషనర్ దాకు నాయక్ కు ఎమ్మెల్యే అందజేశారు. ముఖ్యంగా నేరేడ్మెట్ డివిజన్ లోని స్వర్ణాంధ్ర కాలనీ, గోల్ఫ్ ఫ్రైడ్లలో డ్రైనే జీ అవుట్ లెట్ సమస్య, బాక్స్ డ్రైన్ నిర్మా ణం, భరణి కాలనీ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని, మధురానగర్ మెయిన్ రోడ్డు నుండి రేణుకానగర్ వరకు బాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, వినాయ క్ నగర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ కాలనీలో ముస్లిం స్మశాన వాటికలో ఉన్న రాతి శిలల ను తొలగించాలని, నాలాలు చెరువులకు సంబంధించిన విషయాల గురించి ఎమ్మెల్యే, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కమిషనర్ దాకు నాయక్, సిటీ ప్లానర్ శ్రీనివాస్, టీపీఎస్ సంగీత, డిఈ పద్మలత హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అని ల్, ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసన్న, సీనియర్ ఎంటమాలజీ దుర్గాప్రసాద్, వెటర్న రీ సద్గుణ, ఇరిగేషన్ డిఈ శుక్లజ, ఏఈ సుధీ ర్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, భాగ్యానంద్, ఇబ్రహీం, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, ఎంఏ ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులు ముగిసేలోపు పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వేసవి సెలవులు ముగిసే లోపు అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు మరియు మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలిని హైదరాబాద్ కలెక్టర్ ముకుంద రెడ్డికి సర్వే రిపోర్టును అమ్ ఆద్మీ పార్టీ నేతలు అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల స్థితిగతులను తెలుసుకునేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ తమ క్షేత్రస్థాయి కార్యకర్తలు మరియు యువ నాయకులతో కలిసి నగరవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమం చేపట్టింది. ఈ సర్వే ఆధారంగా సోమవారం ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ నాయకులు హైదరాబాద్ కలెక్టర్ ఆఫీస్ వద్ద నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అందజేశారు. ఫిలింనగర్ రౌండ్ టేబుల్ గవర్నమెంట్ హై స్కూల్ మరియు హిమాయత్ నగర్ గవర్నమెంట్ హై స్కూల్లో విరిగిపోయిన మరియు అపరిశుభ్రమైన మరుగుదొడ్ల వల్ల పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇది చాలా బాధాకరమని తెలిపారు. 1000 మందికి పైగా చదువుతున్న ఇలాంటి ఎన్నో బడులలో కేవలం ఒకటి లేదా ఇద్దరు ఆయమ్మలు ఉండటం వలన మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచలేకపోతున్నారు. పాఠశాలలో చదువుతున్న పిల్లల సంఖ్య అనుగుణంగా



ఆయమ్మలను నియమించుకునేందుకు స్కూల్ మెయిన్టెనెన్స్ ఫండ్ ను పెంచి హెడ్మాస్టర్లకు అందజేయాలని కోరారు. వేసవి సెలవులు ముగిసి మళ్లీ తరగతులు జూన్ 12 మొదలయ్యేలోపు తాము ప్రస్తావిస్తున్న ఐదు డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ సెంట్రల్ జోనల్ సభ్యులు విజయ మల్లంగి, జావిద్ షరీఫ్, బాబూలాల్ పవర్, సుధారాణి, షాబాజ్, లేయాకత్, అజీం బెగ్ పాల్గొన్నారు.

# బర్కత్‌పుర శ్రీచైతన్య పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆత్మీయ సత్కారం







**హైదరాబాద్, మేజర్‌న్యూస్:** బర్కత్‌పురలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఇటీవల వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఆ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి విజయబావుటా ఎగురవేశారు. 582 మార్కులు పొందిన అమోద్, కీర్తనలు, 570 మార్కులు పొందిన పూనమ్, ప్రియాల్‌జైన్‌లు, 567 మార్కులు పొందిన లక్ష్మీప్రసన్న, 561 మార్కులు సాధించిన సత్యసాయి లక్ష్మీలాస్య, 557 మార్కులు పొందిన చాహత్‌జైన్, 554 మారులతో రాణించిన టస్కీన్‌లను ముషీరాబాద్ ఎమ్మెల్యే యం.గోపాల్ సన్మానించారు. ఉత్తమ బోధనతో అత్యున్నత ప్రతిభతో రాణించిన వీరిని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో ఎజిఎం మొహమ్మద్ అలీ, ప్రిన్సిపాల్ రుబీనా, ఎసిఓ పుల్లారావు, జడ్‌సిఓ రాజేంద్రప్రసాద్, డీన్ శ్రీనివాస్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పెద్ద అంబర్‌పేట్ సబ్ రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి : డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విధి నిర్వహణలోనున్న పెద్ద అంబర్‌పేట్ సబ్ రిజిస్ట్రార్ ఎల్. రవీందర్‌పైన సోమవారం శ్రీనివాస్ యాదవ్ అనే వ్యక్తి దూర్భశలాడుతూ పాశవికంగా దాడిచేసి, అగౌరవ పరిచిన సంఘటనను టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు సదరు వ్యక్తికి అభ్యంతరాలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాలితప్పా,దాడికి పాల్పడడం హేయమైన చర్యఅని,ఇది సభ్య సమాజానికే మాయనిమచ్చఅనిటి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం అధ్యక్ష,రాష్ట్ర ప్రదాన కార్యదర్శిలు మారం జగదీశ్వర్, ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఖండించారు. సోమవారం ఈ మేరకు వారు నేరుగా మెజంజాహి మార్కెట్‌లోని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమీషనర్ కార్యాలయానికివెళ్లి, ప్రత్యేకంగా శాఖ అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ వెంకట రాజేష్‌నుకల్సివినతిపత్రంను అందజేశారు. మంగళవారం తమ సంఘం తరపున నేరుగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌నుకల్సి ఫిర్యాదు చేస్తుననట్లు ఆయన చెప్పారు. సబ్ రిజిస్ట్రార్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్టుచేసి,క్రిమినల్ చ్రర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదనపు ఇన్‌స్పెక్టర్ జనరల్ వేంకట రాజేష్‌నును కల్సిన వారిలో టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కె. వేంకటేశ్వర్లు,ఎం. సత్యనారాయణగౌడ్,శ్రీనివాస్‌గౌడ్,గోవర్ధన్‌రెడ్డి,నగర అధ్యక్షులు కె. శ్రీకాంత్,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నాయకుడు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ అంగన్ వాడి కేంద్రాన్ని ప్రారంభించిన రేస్ టూ విన్ ఫౌండేషన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మలక్‌పేటలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేసి, 'రేస్ టు విన్' ఫౌండేషన్ సోమవారం ప్రారంభించింది. హైదరాబాద్ రేస్ క్లబ్‌తో కలిసి ఈ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిన ఫౌండేషన్, చిన్నారుల మేధస్సు, భావోద్వేగ వికాసానికి అనుకూలంగా ఉండే విద్యా వాతావరణాన్ని కల్పించింది. కేంద్రాన్ని ప్రముఖ సినీ నటి రెజినా కసాండ్రా, ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపీ రావు కలిసి ప్రారంభించారు. పిల్లల అభివృద్ధికి ఉపయోగపడే శ్రవ్యదృశ్య పద్ధతులు, పెద్ద ఫ్లాట్‌స్క్రీన్ పరికరాలు, తక్కువ ఎత్తు పట్టికలు, మృదువైన కర్పెట్లు, ఫోనిక్స్ మరియు భాషా నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణా విధానాలు ఈ కేంద్రంలో ఏర్పాటు చేశారు. కేంద్ర గోడలు రంగురంగుల బొమ్మలతో అలంకరించబడి ఉండడం ద్వారా పిల్లలకు విజ్ఞానంతో కూడిన ఆనందకరమైన వాతావరణం లభిస్తోంది. ఈ సందర్భంగా సినీ నటి రెజినా కసాండ్రా మాట్లాడుతూ, చిన్నారుల మేధో వికాసానికి మంచి వాతావరణం అవసరమని, అలాంటి ఒక ప్రేరణాత్మక మోడల్‌ను ఫౌండేషన్ రూపొందించడం అభినందనీయం అని తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోపీ రావు మాట్లాడుతూ, సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యతలో భాగంగా ఇలాంటి కేంద్రాలను అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని, ఇది ఆ దిశగా తీసిన మొదటి అడుగని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం పిల్లలకు విద్యాసంబంధిత వస్తువులు పంపిణీ చేశారు. పేద, అణగారిన వర్గాల చిన్నారులకు గుణాత్మక విద్య అందించాలన్న సంకల్పంతో ఈ కేంద్రాన్ని పునర్నిర్మించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చర్య భవిష్యత్‌లో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలకు బాటలు వేస్తుందనే విశ్వాసం వ్యక్తమైంది.

# మందకృష్ణ మాదిగను సన్మానించిన పత్తి కుమార్



కాప్రా, మేజర్ న్యూస్: ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సోమవారం మాసబ్‌ట్యాంక్ ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్‌కి వచ్చిన సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ తో కలిసి మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధబ్బెట రమేష్, బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ పరిధిలోని మింట్ కాలనీ లో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్ నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ బాలకృష్ణ,ఏ ఈ స్వరూప,కాలనీ వాసులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
6 మే 2025

# నాణ్యత లోపాలతో డొల్లబడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్

**● సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం ● వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి**




కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి రైల్వే టెర్మినల్ను కోట్లాది రూపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించినట్లు అధికారులు చెబుతున్నా, నిజంగా అక్కడ నిర్మాణ నాణ్యత తీవ్రంగా సందేహాస్పదంగా ఉంది. ఈ విషయాన్ని ప్రశ్నిస్తూ మేడ్చల్ జిల్లా సిపిఎం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. శనివారం కురిసిన చిన్న వర్షానికి రైల్వే స్టేషన్ ప్రధాన టెర్మినల్ భవనం లోపాలు బయటపడటంతో రైల్వే అధికారులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ.. మూడు నెలల క్రితమే ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఈ స్టేషన్ను కేంద్ర ప్రభుత్వం భారీ వ్యయంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టబడినట్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి చెబుతుండగా, మరోవైపు నిర్మాణాల్లో ఇటువంటి లోపాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోంది అన్నారు. తేలికపాటి వర్షానికే ప్రధాన టెర్మినల్ భవనం లోపాలు బయటపడటంతో నిర్మాణ నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి.సత్యం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె.చంద్రశేఖర్, ఎర్ర అశోక్, జి.శ్రీనివాసులు, ఐలావురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు జె. వెంకన్న నాయకులు గణేష్, చంద్రశేఖర్, కార్తీక్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాన్లీ మహిళా కళాశాలలో ప్రారంభమైన సమ్మర్ ఇంటర్నెట్ షిప్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మిషన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ పైన సమ్మర్ ఇంటర్నెట్ ప్రోగ్రామ్ ను అబిడ్స్ లోని స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రారంభించారు. ఈనెల 5 నుంచి జూన్ 13 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇవి నాలుగోవ , ఆరవ సెమిస్టర్ సిఇసి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మిస్టర్ ఆర్యన్ చౌదరి ప్రారంభ ఉపన్యాసంతో ప్రారంభించారు. ప్రధానవక్తులుగా శీర్ష రే చౌదరి, పూర్ణిమ దాల్, నితీశా జాకారెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ కే కృష్ణారావు, మేనేజింగ్ సభ్యులు రాకేష్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి, డీన్ ప్రొఫెసర్ వినయ్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక ,డైరెక్టర్స్ వి అనురాధ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



కాప్రా, మేజర్ న్యూస్: సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని నవోదయ నగర్ ఇంద్రనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరితగతిన ఈ రోడ్ పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు అందు బాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లింగా రావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షులు కత్తుల రాజ్ కుమార్, జయపాల్, లింగం, జమలయ్య, నాగరా జు తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: జే.చంద్రశేఖర్

కాప్రా, మేజర్ న్యూస్: మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జే.చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక ,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తు 10 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహిస్తున్నామని ,ఈ సమ్మెను అన్ని రకాల సంఘాలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.అశోక్, జే. చంద్రశేఖర్ సహాయ కార్య దర్శిలు జి.శ్రీనివాసులు, ఐ. రాజశేఖర్, బి.లింగస్వామి, ఉపాధ్యక్షులు పి.గణేష్, వెంకన్న,ఎన్.శ్రీనివాస్, కిష్టప్ప కమిటీ సభ్యులు ఎం.చంద్ర శేఖర్, బి.నరసింగరావు పాల్గొన్నారు .




# సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కృష్ణనగర్, నాచారం కాలనీల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు సోమ వారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, మర్యాద పూర్వకంగా కలిసి టీఏఎస్ సీఏ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.దీనికి స్పందించిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పీఎస్ ఎన్ చౌదరి, ఉపాధ్యక్షుడు రామచంద్ర మూర్తి, జెఎస్ వై.కృష్ణారెడ్డి, నాచారం ఓల్డ్ విలేజ్ సీని యర్ సిటిజన్స్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, మల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షు డు మల్లారెడ్డి, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

# సోనాలికా ట్రాక్టర్స్ ఏప్రిల్లో 11,962 అమ్మకాలతో ఎఫ్వై 26కు శుభారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి సంస్థ సోనాలికా ట్రాక్టర్స్ 2025 ఏప్రిల్ నెలలో 11,962 ట్రాక్టర్ అమ్మకాలు నమోదు చేసి ఆర్థిక సంవత్సరం 202526కు శుభారంభం తెలిపింది. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న సోనాలికా, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధునాతన సాంకేతికతతో రూపొందించిన ట్రాక్టర్లను అందిస్తూ ముందంజలో ఉంది. దేశవ్యాప్తంగా రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా తయారైన ఈ ట్రాక్టర్లు, వ్యవసాయోత్పత్తిని మెరుగుపరిచే లక్ష్యంతో రూపొందించబడ్డాయి. ఇప్పటికే ఎంతో ఉత్సాహభరితంగా ఎదురుచూస్తున్న సోనాలికా తూఫానీ ధమాకా ఆఫర్ను సోనాలికా ప్రారంభించింది. దీని ద్వారా నమ్మశక్యం కాని ధరలకు హెవీ డ్యూటీ ట్రాక్టర్లను రైతులు తమ ఇంటికి తీసుకురాగలుగుతారు. ఖరీఫ్ పంటల ఉత్పత్తిలో పెరుగుదల, బలమైన రబీ విత్తనాల అంచనాలు, రుతుపవనాల అనుకూలత వంటివి దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ఆశావాహక వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ నేపథ్యంలో సోనాలికా ట్రాక్టర్లు రైతుల సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, 11,962 ట్రాక్టర్ అమ్మకాలతో ఏప్రిల్లో మేము ఎఫ్ వై 26కు విజయవంతమైన ఆరంభం చేసాము. ప్రతి పొలానికి శ్రేయస్సును అందించడమే మా లక్ష్యం. మా ట్రాక్టర్లు వ్యూహాత్మకంగా రూపొందించబడి, రైతు పనితీరును మెరుగుపరిచే విధంగా రూపొందించబడ్డాయి. సోనాలికా ఎప్పుడూ రాజీపడని నాణ్యతా ప్రమాణాలతోనే ముందుకెళుతుంది. మా కొత్త ఆఫర్లు, చొరవలతో రైతులకు శాశ్వత ఆనందాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నాం, అన్నారు.

## గౌడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రకటన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గౌట్ టీచర్స్ అసోసియేషన్ (జి. టి. ఎ) రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం హైదరాబాదులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు చెందిన వివిధ కేసులు, సుప్రీమ్ కోర్టు లో ఉన్న ఎస్ ఎల్ పి ల పైన చర్చించారు. తదనంతరం 17 జిల్లాల నుండి హాజరైన జిల్లాల బాధ్యులు, రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికకు తీర్మానం చేసారు. దీనిలో భాగంగా జరిగిన ఎన్నికలో రాష్ట్ర అధ్యక్షునిగా ఎస్. కిషోర్ ( మహబూబ్నగర్ జిల్లా),ప్రధాన కార్యదర్శి సైదులు రెడ్డి (యాదాద్రి జిల్లా),కోశాధికారి శ్రవణ్ కుమార్(యాదాద్రి జిల్లా),ఉప కోశాధికారి సి.హరిశంకర్ (హైదరాబాద్ జిల్లా),రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా కాసం ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నిక ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్లో చేరిక




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : : అడిక్ మెట్ డివిజన్ బిజెపి పార్టీ నాయకుడు సురేందర్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ పార్టీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రాజీనామా చేసి బీజేపీ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారం రోజుల వ్యవధిలోనే బిజెపి విధానాలను నచ్చక ఆయన తిరిగి బీఆర్ఎస్ లో చేరారు. సోమవారం ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహ ల సమక్షంలో సురేందర్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనివార్య కారణాలవల్ల, కొంతమంది ఒత్తిడి వల్ల బిజెపిలో చేరాలని సురేందర్ తెలిపారు. బీ ఆర్ఎస్ పుట్టిన ఇల్లు వంటిదని, భవిష్యత్తులో ఏ పార్టీలో చేరనని, బీఆర్ఎస్ లోనే ఉంటానని సురేందర్ తెలిపారు.

# వనస్థలిపురం వెస్టర్న్ కాలనీలలో నీటి ఎద్దడి

## జక్కిడి ప్రభాకర్‌రెడ్డికి సమస్యను వివరించిన కాలనీల వాసులు

## తక్షణమే సమస్యను పరిష్కరించాలని జలమండలి మేనేజర్‌కు బిజెపి నాయకుల వినతి




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ, క్రిస్టియన్ కాలనీ, హస్తినాపురం ఈస్ట్, రాజిరెడ్డినగర్ కాలనీలలో తీవ్ర మంచి నీటి ఎద్దడి ఏర్పడింది. ఈ సమస్యను కాలనీల వాసులు వనస్థలిపురం బిజెపి సీనియర నాయకులు, రైల్వే బోర్డు మెంబర్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జక్కిడి బిజెపి నాయకులతో కలిసి జలమండలి జనరల్ మేనేజర్‌ను సోమవారం కలిసి తీవ్రంగా ఉన్న మంచి నీటి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతు వినతి పత్రం సమర్పించారు. స్పందించిన మేనేజర్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సిబ్బందికి సూచించినట్లు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి తడకమళ్ల విజయ్‌కుమార్, ఈస్ట్ ఫేస్ 2,3 కాలనీల ఉపాధ్యక్షులు సత్తయ్య, ఓరుగంటి శంకర్‌గౌడ్, బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు చిట్టిప్రోలు రవికుమార్, డివిజన్ కార్యదర్శి గంగాపురం రామాంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తాం : జగదీశ్వర్ గౌడ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి కాలనీ, బస్తీ అభివృాఎద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృాఎషి చేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ విద్యా వాణి పాఠశాలలో చేపటాల్సిన నాలా పనులను ఇంజనీరింగ్, హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి, ఇరిగేషన్ శాఖ ఏఈలు, అనిల్ కుమార్ తో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి కాలనీ, బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తామని తెలిపారు.

# ప్రతిరోజు వ్యాయామం చేస్తేనే ఆరోగ్యంగా ఉంటాం





కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోర్ పార్క్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ కాన్స్ జిమ్ ను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సోమవారం నిర్వాహకులు కె. సాయికిరణ్ యాదవ్, గుల్మొహర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసిం, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉరుకుల పరుగుల జీవితంలో జిమ్ కి వెళ్లి వ్యాయామం చేయడం ద్వారా ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో వ్యాయామం నిత్యకృా ఎత్తంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంజారా మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హనుమంతు నాయక్, నేతాజీ నగర్ కాలనీ కే నరసింహ యాదవ్, కే విట్టల్ యాదవ్, కే యాదయ్య యాదవ్, కే రాము యాదవ్, ఉపాధ్యక్షుడు రాయుడు, బెస్త అంజయ్య, ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి కొమిరిశెట్టి సాయిబాబా శుభాకాంక్షలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా హాజరై సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా సబితా ఇంద్రా రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారుకుపల్లి నరేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ జయంతి సభను విజయవంతం చేద్దాం : తుడుం అనిల్ కుమార్




మియాపూర్,మేజర్ న్యూస్ : ఆసియా ఖండంలోనే అతి పెద్ద స్మారక స్తూపాన్ని వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద మే 12న ప్రారంభించనున్నామని, ఈ సందర్భంగా నిర్వహించనున్న ఓంకార్ శతజయంతి ప్రారంభ సభకు ప్రజలు, ప్రజా తంత్ర వాదులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థి, యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సభ గోడ పత్రికను మియాపూర్ ఎంఎ నగర్ లోని తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం నాగార్జున, కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ , పల్లె మురళి, అంగడి పుష్ప, కర్ర దానయ్య , డివిజన్ కమిటీ సభ్యులు లలిత, అరుణ, రజియా బేగం, జి శివాని, సుల్తానా బేగం, ఇసాక్, శ్రీను పాల్గొన్నారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

## మాచవరం సేవా ఫౌండేషన్ పురస్కారాల ప్రధానోత్సవంలో కౌలె జగన్నాథం




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్,మాచవరం సేవా ఫౌండేషన్ వారు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఎంతో మంది ప్రముఖులు హాజరైన ఈ ప్రత్యేక కార్యక్రమానికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నిర్వాహకుల ఆహ్వానం మేరకు విశిష్ట అతిథిగా హాజరై పలువురు ప్రముఖులకు పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ సమాజ హితం కోరుతు నేడు ఎంతో మంది ప్రముఖులు సమాజానికి తమ వంతు సేవా కార్యక్రమాలు అందజేస్తున్నారని, తమ వృత్తి తాము చేసుకుంటు కొన్ని ప్రత్యేక సమయాలలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి సమాజ నిర్మాణానికి ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ సందరభంగా నిర్వాహకులు జగన్నాదంను శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు.

# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం గ్రేట్ వుడ్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

- విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ మాధవి
- క్రమశిక్షణతో కూడిన విద్య - ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ
- గ్రేట్ వుడ్స్ స్కూల్ ప్రత్యేకత : పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వాణి




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం గ్రేట్ వుడ్స్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాదించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో మేనేజ్‌మెంట్, డైరెక్టర్ ఇ. మాధవి ఉత్తమ ఫలితాలు పాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. అధ్యాపకుల నాణ్యమైన విద్యాబోధనలు, విద్యార్థుల కఠోర శ్రమతో వనస్థలిపురం పరిసర ప్రాంతాలలోనే గ్రేట్ వుడ్స్ హై స్కూల్ లో ఇరవై రెండు మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా పదమూడు మంది విద్యార్థులు ఐదు వందలకు పైగా మార్కులు సాదించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశా లకు చెందిన నార్ని లాస్య 583/600, హరివల్ల స్వప్న 563/600, పాండిచేరి షెకినా సన్నిది 556/600, గుండెబోయిన శ్రీ చరణ్ 554/600, దొప్ప దర్పన 547/600, తాటిపాముల దాక్షాయని 546/600, బాతరాజు సత్విక 538/600, తిరువీధుల కార్తీక్ 522/600, అంతంపల్లి అంతంపల్లి సంకీర్తన 520/600, ధర్మకారి నిఖిత 519/600, తిమ్మిశెట్టి అభిజయ్ 515/600, షేక్ అమన్ ఫిరోజ్ 512/600, వేమవరం పూజిత 499/600 అత్యుత్తమ మార్కులు సాధించి తమ సత్తా చాటారు.



# మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

## అధికారులతో సమీక్షలో ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి, మేజర్ న్యూస్: పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే ఆలోచనతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సకల సదుపాయాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేశారని, ఇల్లు పొందిన లబ్ధిదారులు అక్కడ ఉండేందుకు అవసరమైన కనీస అవసరాలను అందించడంలో ప్రభుత్వం అలసత్వం వహించడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా మంచినీటి సరఫరా, పారిశుద్ధ నిర్వహణ, విద్యుత్ సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, రవాణా సౌకర్యం, ప్రార్థన మందిరాల నిర్మాణానికి స్థలాల కేటాయింపు వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి సమస్య కలగకుండా రోజుకు రెండు సార్లు నీటిని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలలో భాగంగా వీధిదీపాల ఏర్పాటు, ట్రాన్స్ఫర్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. లబ్ధిదారులకు సొంతింటి ధీమాను కల్పించడంలో భాగంగా ఇంటి నెంబర్ల కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని లబ్ధిదారులకు ప్రార్థనలకై దేవాలయానికి, మసీదు, చర్చి వంటి ప్రార్థన మందిరాల నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ బోర్డు, వాటర్ వర్క్స్, విద్యుత్, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు, నిజాంపేట్ , బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి.పోచంపల్లి, బహదూర్ పల్లి ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ చైతన్య పాఠశాల హిమాయత్ నగర్ శాఖ నందు ఇటీవల విడుదలైన ఎస్ ఎస్ సి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సన్మానించారు. సోమవారం పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఆయన కుమారుడు జయసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీవితంలో ఎల్లప్పుడూ ఉత్తమ ఫలితాలను పొందుతూ ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు ప్రతి సంవత్సరం కూడా శ్రీ చైతన్య విద్యాసంస్థలు నీట్ , జేఈఈ మెయిన్స్, ఐఐటీ, ఎస్ఎస్సి ఫలితాల్లో ఎదురులేని విధంగా దూసుకుపోవడం చాలా హర్షనీయమన్నారు. శ్రీ చైతన్య యజమాన్యాన్ని, ప్రిన్సిపాల్స్ ను, ఉపాధ్యాయులని ఎంతైనా ప్రశంసించాల్సిన అవసరం ఉంది అన్నారు. విద్యార్థులలో కూడా శ్రమ, పట్టుదల పెంపొందించడం వారిని ఉన్నత స్థానంలో నిలబెట్టడం లో పాఠశాల యాజమాన్యాలు ఎంతో పనిచేస్తున్నాయన్నారు . అనంతరం హిమాయత్ నగర్ శాఖ ప్రిన్సిపల్ జ్యోతి వాల్మీకం మాట్లాడుతూ.. మా విద్యార్థుల శ్రమ ,పట్టుదల, సృజనాత్మక శక్తి మా చైతన్య విద్యాసంస్థలను ఉన్నత స్థానంలో నిలబెడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించారు. జయసింహ ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ బహూకరించి అభినందించారు . ఈ



సందర్భంగా ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులు తమ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ జోన్ ఏ జి ఎం అలీ , కోఆర్డినేటర్ రాజేందప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ డీన్ వుల్లారావు , బర్కత్ వుర ప్రధాన ఉపాధ్యాయులు రుబీనా , తార్నాక ప్రధాన ఉపాధ్యాయులు ప్రశాంతి , డీన్, ఇన్చార్జెస్, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించండి- జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమా వేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని నేరు గా 99 ఆర్జీదారులనుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడతూ ప్రజలనుంచి స్వీకరించిన ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి,వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి, హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, జిల్లా అధికారులు జి. ఆశన్న,ఆర్. కోటాజీ,పవన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి

## కేంద్ర మంత్రి నితిన్ గట్కారీకి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి

కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సోమవారం అంబర్ పేట ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గట్కారీనీ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం జరిగిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే ఎండగట్టారు. ఈ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.



## బీహెచ్ఈఎల్ ఫ్లైఓవర్ను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్ నుండి అశోక్ నగర్ వరకు 172.5 కోట్ల అంచనావ్యయంతో 1.65 కిలోమీటర్ల మేర పొడవు,6 లైన్ల బ్రిడ్జి,6 లైన్ల సర్వీస్ రోడ్డు తో కూడిన నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ను బిహెచ్ఈఎల్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ని సోమవారం కేంద్ర రవాణా, జాతీ య రహదారుల శాఖ మంత్రి నితిన్గడ్కరీ కేంద్ర బొగ్గు గ నుల సహాయ శాఖ మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకిషన్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ,మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ,రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , దామోదర్ రాజానర్సింహ , కొండా సురేఖ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి , పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జి రవికుమార్ యాదవ్ ,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,రాగం నాగేందర్ యాదవ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్,గంగాధర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభించిన అనంతరం ఫ్లైఓవర్ పైనుంచి చందానగర్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రోడ్డు మార్గంలో ఇక్రిశాట్కి వెళ్లి అక్కడి నుంచి హెలికాప్టర్లో హైదరాబాద్కి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.హైదరాబాద్లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, దేవేందర్యాదవ్, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఐలేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పవర్ బోర్ల మరమ్మతు పనులు పరిశీలించిన కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలో చేపట్టిన పవర్ బోర్ల మరమ్మత్తు పనులను కార్పొరేటర్ శ్రవణ్,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఓల్డ్ మల్కాజ్గిరి, కుమ్మరి బస్తీ, నర్సిం హా రెడ్డి నగర్, రామాలయం, కేశవనగర్ ల లో బోర్లను ఆయన పరిశీలించారు. అదే విధంగా బృందావన కాలనీ లో నూతన బోర్ మోటార్ ఏర్పాటు పనులను పర్యవేక్షించా రు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏ. ఈ నవీన్, ధనుంజయ, జయకృష్ణ, సునీల్, వెంకటేష్,మధు, షికార శ్రీనివాస్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.★ప్రజావాణికి హజరైన కార్పొరేటర్ శ్రవణ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సఫిల్ గూడ చెరు వులో మురుగు నీరు కలవకుండా చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలపై కోర్ట్ తీర్పు మేరకు చర్యలు తీసుకోవాలని కోరా రు.

## సమాజాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సమాజాభివృద్ధి కార్యక్రమంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు కోరారు. విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరువేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేమని అన్నారు. హన్మకొండలోని భీమారంలో ఉన్న వి.ఆర్ కన్వెన్షన్‌లో సోమవారం నాడు జరిగిన ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1974 -75 సంవత్సరం ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.నల్సార్ విశ్వవిద్యాలయంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కృష్ణదేవరాయలు పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థి కావడంతో పాటుగా సమావేశానికి హాజరు కావడం ఈ సమ్మేళనానికి శోభనిచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఈ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కృషి చేయాలని కోరారు. 60 ఏళ్ల పిదప విశ్రాంతి తీసుకోకుండా సమాజాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆయన కోరారు. పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థియైన తాను ఈ సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. పూర్వ విద్యార్థులంతా తమ వయసుని పక్కన పెట్టి ఈ కార్యక్రమంలో పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పెద్ద పెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1974-75 సంవత్సరపు ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థులైన ప్రముఖ వ్యాపార వేత్త మామిడాల సురేందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఉపేందర్,1974-75 సంవత్సర విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిడ్‌వైఫ్‌ల సేవలకు సత్కారం ఫెర్నాండెజ్ ఆసుపత్రి ఐడీఎం వేడుకలు



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఫెర్నాండెజ్ ఆసుపత్రులు మే 3 నుంచి 5 వరకు మూడు రోజుల పాటు అంతర్జాతీయ మిడ్వైఫ్ల (మంత్రసానులు) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి. కష్టకాలాల్లో మిడ్వైఫులు కీలకం అనే అంతర్జాతీయ థీమ్తో, ఫెర్నాండెజ్ ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ వేడుకలు జరిపారు.కథలు, ఆటల ద్వారా వారి ప్రాముఖ్యతను తెలియజెప్పడం,ప్రజలతో మాట్లాడించారు. మిడ్వైఫ్ అంటే ప్రసవ సమయంలో గర్భిణీ స్త్రీలకు సహాయం చేసి, సహజ ప్రసవం జరిగేలా పర్యవేక్షించే శిక్షణ పొందిన నిపుణురాలు అని తెలిపారు.నగరంలోని వారి ఆసుపత్రుల్లో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.సహజ ప్రసవం,మాతృఎత్వ సంరక్షణ వంటి అంశాలపై మిడ్వైఫులు ఎలా సహాయం చేస్తారో ఈ కార్యక్రమంలో ప్రజలకు వివరించారు.వివిధ ఆసక్తికర కార్యక్రమాలతో,ఫెర్నాండెజ్ ఫౌండేషన్ మిడ్వైఫ్లు... వనరులు తక్కువ ఉన్న చోట సురక్షిత, గౌరవప్రద, శక్తివంతమైన ప్రసవ సంరక్షణ కోసం ఎలా పాటుపడుతున్నారో తెలియజేశారు. సురక్షితమైన మరియు సున్నితమైన జననాలు ఇప్పటికీ ఒక వరమని భావిస్తున్న ఈ ప్రపంచంలో, మిడ్వైఫ్లు.. తల్లి ప్రయాణంలో ఓ బలమైన శక్తిగా నిలబడతారు. ఐడీఎం సందర్భంగా, వారి ధైర్యం, నైపుణ్యం, మరియు సంరక్షణ తత్వాన్ని చూసి వారిని సత్కరించాలనుకున్నాము. వారి గొప్పతనాన్ని ఈ సత్కారం అర్థమైనది. ఫెర్నాండెజ్లో, 2011 నుండి ఈ విధానాన్ని అనుసరిస్తున్నాం. ప్రతి గర్భిణీపై మిడ్వైఫ్ల ప్రభావాన్ని గమనించాం అని ఫెర్నాండెజ్ యాజమాన్యం పేర్కొన్నారు.వ్యవస్థలు విఫలమైనప్పుడు మంత్రసానులు తమ నైపుణ్యంతో సంక్షోభాలను ఎదుర్కొంటారు అని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా, వారి కృషిని తెలియజేయాలనుకున్నాం. అదే సమయంలో... సంతోషకరమైన సంరక్షణ ఎలా ఉంటుందో చూపాలనుకున్నాం అని చెప్పారు.

# నాటక ప్రదర్శనలు..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భారత్ వికాస్ పరిషత్, నందు, ఏ ఏ టీ ఎమ్ ఆధ్వర్యంలో జరిగిన, శ్రీ క్రిష్ణ రాయబారం, భక్త చింతా మణి - భవాని దృశ్యం)లు ప్రదర్శనలు జరిగిన వి. ఈ సందర్భంగా వృద్ధ కళాకారులూ అయిన శ్రీ కఠారి. బ్రాహ్మయ్య చౌదరి ని(ఈదు మూ డి గ్రామం, నాగులప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా ) డా . నామా చంద్రబాబు నాయుడు చాగంటి సాయి లక్ష్మి డా. జీడీ నాయుడు ,, సోమర ఎర్రి స్వామి చౌదరి కఠారి సత్య నారాయణ ( ప్రధాన కార్య దర్శి - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) కూకట్పల్లి, పుర, ప్రముఖులు, కళాకారులూ, వారిని, సత్కరించారు.

# పెద్ద అంబర్‌పేట్ సబ్ రిజిస్ట్రార్‌పై దాడి






హయత్ నగర్, మేజర్ న్యూస్: పెద్ద అంబర్పేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్టార్ రవీందర్ నాయక్ పై దాడి జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. రిజిస్టర్ ఆఫీస్ లో విధుల్లో ఉండగా పెద్ద అంబర్పేట్ కు చెందిన పిల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి కార్యాలయానికి మూడు డాక్యుమెంట్లు తీసుకొని వచ్చాడు. గత జనవరిలో రెండు డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయినాయని వాటిని రద్దు చేయాలని కోరారు. దీంతో సబ్ రిజిస్టర్ రద్దు పరచడం అనేది రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం తన పరిధిలో లేదని, కోర్టుని ఆశ్రయించి ఒకవేళ ఉత్తర్వులు కోర్టు నుండి వస్తే రద్దు చేస్తామని తెలిపాడు. దీంతో పిల్లి శ్రీనివాస్ రిజిస్టర్ విధులను అడ్డగించి, ఆయనపై దాడి చేశాడు. కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు అడ్డుకొని అక్కడి నుంచి పంపించారు. తనపై దాడి చేసిన వ్యక్తిపై సబ్ రిజిస్టర్ రవీందర్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఒనస్ రోబోటిక్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

### ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించిన సబితా ఇంద్రారెడ్డి

### ఉచిత వైద్య శిబిరాలను సామాజిక బాధ్యతగా స్వీకరించాలి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఓనస్ రోబోటిక్ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పార్టీ కార్యకర్తలు, కాలనీల వాసులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. బాలరాజు నాయుడు, డా. మార్కండేయులు, డా. రాజశేఖర్ పప్పు, డా. రవికిరణ్, డా. జగదీష్‌కుమార్, డా. శేఖర్ పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీనస్ రోబోటిక్ ఆసుపత్రి వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

## ఘనంగా బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : బిజెపి జిల్లా కార్యదర్శి మరియు టెలికం బోర్డు సభ్యులు బైండ్ల కుమార్ జన్మదిన వేడుకలు ఈరోజు పటాన్‌చెరు పట్టణంలోని ఆయన స్వగృహంలో మిత్రులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే బైండ్ల కుమార్‌కు, కోవిడ్ సమయంలో చేసిన సేవలు మరువలేనివని పలువురు భావించారు. అనాథ పిల్లలు, వృద్ధులకు సహాయం, మహిళల సంక్షేమం కోసం చేసిన కృషి ప్రజల గుండెల్లో స్థానం పొందిందని పలువురు కార్యకర్తలు అన్నారు. ఈ సందర్భంగా గౌతమ్‌నగర్ భూత్ అధ్యక్షులు చిట్ల కుందన్ ముదిరాజ్, చిట్ల శివకుమార్ ముదిరాజ్, పీఆర్, మీడియా కన్సల్టెంట్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో కుమార్ మాట్లాడుతూ %-% "నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు.

## జెఈఈ నీట్ లో పేస్ విద్యా సంస్థ 100 శాతం ఉత్తీర్ణత




ఖైరతాబాద్ మెజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల 2025లో చందానగర్‌లో ఉన్న పేస్ విద్యా సంస్థ 100 శాతం విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతల గౌరవార్థం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఇదే సభలో 'లక్ష్య పరీక్షా ప్రణాళిక 2026' పేరుతో ఉన్నత స్థాయి పోటీ పరీక్షల సిద్ధతకు సంబంధించిన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పేస్ విద్యా సంస్థ సంచాలకుడు శంకర్ కస్తూరి సంస్థ ప్రారంభ దినం నుంచి ఇప్పటి వరకు వారి ప్రయాణాన్ని వివరిస్తూ, విద్యా ప్రాముఖ్యతను వివరించారు. సంస్థ సంచాలకులైన హరిత కస్తూరి, చరిత దిట్టకవి విద్యార్థులకు తాము గడిపిన అనుభవాలను వివరించారు. విద్యార్థుల బలమైన పునాది కోసం సంస్థ 'విజ్ఞాన పునాదుల నిర్మాణం' పేరుతో గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం వంటి కీలక విషయాల్లో మౌలిక అవగాహన కల్పిస్తుంది. ఇది జాతీయ స్థాయి ఇంజినీరింగ్ మరియు వైద్య ప్రవేశ పరీక్షలకు శక్తివంతమైన సన్నద్ధతను కల్పిస్తుంది. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం ద్వారా తరగతులు తీసుకుంటారు. తరగతులు ప్రత్యక్షంగా తరగతి గదుల్లోను, ఆన్‌లైన్ విధానంలోను అందుబాటులో ఉన్నాయి. ప్రతి అధ్యాయానికీ ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, సూత్రాలు మరియు భావాలను లోతుగా అర్థం చేసుకునే విధంగా పాఠ్యవిషయాలను రూపొందించారు. ముఖ్యమైన సమీకృత పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ స్థాయిని అంచనా వేసుకోగలుగుతున్నారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత ఫలితాల సమీక్ష, అభిప్రాయాలు అందించడం, సందేహ నివృత్తి కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం ద్వారా పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తున్నారు. అంతేగాక, విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించే 'పేస్ మిత్రుడు' అనే విద్యార్థి ట్రాకింగ్ వ్యవస్థ, ఆటల రూపంలో నేర్చుకునే 'స్టీఈ యాప్' వంటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో బి. నిత్యా (గణిత శ్రేణి) రాష్ట్రంలో రెండో ర్యాంకు, జె. వైష్ణవి (జీవ శాస్త్ర శ్రేణి) మూడో ర్యాంకు సాధించారు. అలాగే ఇతర ప్రథమ శ్రేణి ర్యాంకులు సాధించినవారిలో ఏరోబా అహ్మద్ కురేషి (జీవ శాస్త్ర శ్రేణి), ఎ. కుషాల్, ఎం. ఆదిత్య ప్రతీక్ (గణిత శ్రేణి)లు ఉన్నారు.

# అల్జీమర్స్ వ్యాధిపై అవగాహనే లక్ష్యం

## 16న 'సంధ్య, తుమ్ కహాన్ హెూ నాటక ప్రదర్శన రోడ్వేజ్ థియేటర్ ఆధ్వర్యంలో..



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ: సామాజిక చైతన్యం కలిగించే నాటకాలకు రోడ్వేజ్ థియేటర్ ఎంతో ప్రసిద్ధి చెందినది. ఈ సంస్థ అల్జీమర్స్ వ్యాధిపై అవగాహనే లక్ష్యంగా ఈనెల 16వ తేదీన హైటెక్ సిటీలో గల టీ-హబ్ ఈగాలేరియా మాల్ లో 'సంధ్య, తుమ్ కహాన్ హో నాటకాన్ని ప్రదర్శించనుంది. ఈ నాటకానికి రచన, దర్శకత్వం కెప్టెన్ ఎస్ఎన్ అహ్మద్ వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ నాటకం ప్రతి ఒక్కరిని ఆలోచింప చేయనుందన్నారు. ఈ నాటకం ప్రథమ ప్రదర్శన అనంతరం సైనిక వెటరన్స్, సీనియర్ సిటిజన్ టౌన్షిప్స్ వంటి వేదికలపై కూడా ఉంటుందన్నారు. వృా ఎద్ధాప్యంలో మతిమరుపు ఒక సహజమైన విషయంగా మన దేశంలో చాలా మందిలో ఉందన్నారు. ఇదే కారణంతో అల్జీమర్ ప్రారంభ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. దీంతో అనేక మంది వృాఎద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అపోహలతో ఆత్మస్థైర్యం కోల్పోతున్నారన్నారు. కుటుంబాలకు భారం అవుతున్నారన్నారు. సైన్యంలో తన సహచరులు అల్జీమర్ వ్యాధితో పోరాడుతున్న దృాఎశ్యాలను దగ్గరగా చూశానన్నారు. రియల్ లైఫ్ అనుభవాల నుంచి ప్రేరణ పొందిన ఈ నాటకం హాస్యాన్ని, ఉద్వేగాన్ని సమపాళ్లలో కలిపి ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చెప్పారు. అద్భుతమైన కథనంతో ఉన్న ఈ నాటకం అల్జీమర్ బాధితులకే కాకుండా, ఆయా కుటుంబాల మౌన వేదనపై దృాఎష్టిని కేంద్రీకరిస్తుందని తెలిపారు. ఇది దయాగుణం, అవగాహన, సామాజిక చర్చకు వేదికగా మారుతుందబ్నారు. అల్జీమర్ బాధితుల అసహాయతను గుర్తించాలన్న సందేశంతో మనమందరం సానుభూతితో ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ నాటకం నొక్కి చెబుతుందన్నారు. రోడ్వేజ్ థియేటర్ గ్రూప్ ముఖ్యమైన సామాజిక అంశాలపై చర్చలకు వేదిక గా మార్చడంలో ఎంతో పేరు పొందిందన్నారు. హాస్యం, భావోద్వేగం, కథన శైలిని సమపాళ్లలో మేళవిస్తూ.. రోడ్వేజ్ నాటక సమూహం విభిన్న అంశాలపై ప్రేక్షకులతో గాఢమైన అనుబంధాన్ని ఏర్పరచుకుందని పేర్కొన్నారు. మా గత ప్రదర్శనలు ఇప్పటికే ప్రేక్షకుల హృాఎదయాలను గెలుచుకున్నాయని తెలిపారు. 'బాసిరా మాతా కి జై' నాటకం మిగిలిన ఆహారాన్ని రుచికరమైన వంటకంగా మార్చే కళను ప్రదర్శించామన్నారు. ఈ ప్రదర్శనలో ఆహార వృాఎథా సమస్యను చక్కటి హాస్యంతో చర్చించామన్నారు.'ఇస్మత్ ఔర్ మంటో కి చుహల్బాజీయాన్' నాటకంలో హాస్యభరిత మాటల ద్వారా ప్రేక్షకులను హాస్యంతో ముంచెత్తామని తెలిపారు. ఈ రెండు నాటకాలు విస్తృాఎతంగా ప్రజాదరణ పొందాయన్నారు. ఈ నాటకాలను మళ్ళీ ప్రదర్శించాలన్న డిమాండ్ వస్తుందన్నారు. రోడ్వేజ్ థియేటర్ సమూహం ప్రజలను ఆకట్టుకోవడంలోనూ చైతన్యం కలిగించడంలోనూ, వినోదాన్ని అందించడంలోనూ ముందుందన్నారు.

## జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నియమితులైన నూతన కార్యవర్గ సభ్యులను సోమవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ శాలువాతో ఉప్పలపాటి సన్మానించి, అభినందించారు.ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ ఉప్పలపాటి శుభాకాంక్షలు తెలియజేశారు.జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృా ఎద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ అధ్యక్షులు మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు కోటి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అంజయ్యా,సూర్యనారాయణ, బసవేశ్వరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, శైలేష్ రెడ్డి,శ్రీధరాచారి, వెంకట్రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శిబిరాలతో విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుంది : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

దుండిగల్ మేజర్ న్యూస్ : విజ్ఞాన శిబిరాలతో విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందని, విజ్ఞానం, మానసిక వికాసం పెంపొందించడంతో పాటు వినోదాన్ని అందించేందుకు వేసవి శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి డి.పోచంపల్లిలోని క్రికెట్ స్టేడియంలో మేడ్చల్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మే 1 నుంచి జూన్ 6 వరకు బాక్సింగ్ కోచ్ లక్ష్మణ్ సారథ్యంలో ఏర్పాటు చేసిన బాక్సింగ్ కోచింగ్ వేసవి శిక్షణ శిబిరానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లకు పరిమితం కాకుండా మానసిక దృాఎఢత్వాన్ని, మనోధైర్యాన్ని పెంపొందించడంలో వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కుత్బుల్లాపూర్ లో బాక్సింగ్ క్రీడకు అధ్యుడు రాములు అని, వారి ఆధ్వర్యంలో వాళ్ల అబ్బాయి సుధీర్ తో పాటు అనేక మంది శిక్షణ పొంది మంచి స్థాయిలో స్థిరపడ్డారని అన్నారు. మీరు కూడా బాక్సింగ్ ను కేవలం వేసవి శిబిరాల్లోనే కాకుండా ఒక క్రీడగా ఎంచుకొని తమ నైపుణ్యాన్ని




పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్, శ్రీధర్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 'సంవిధాన్ బచావో సభ'కు భారీగా తరలిన కాంగ్రెస్ నేతలు







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు సోమవారం అల్వాల్ లోని వి బి ఆర్ గార్డెన్ లో నిర్వహించిన సంవిధాన్ బచావో సభ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సమావేశానికి మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్ళారు. మల్కాజిగిరి చౌరస్తా గాంధీ పార్క్ నుండి కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ ర్యాలీని కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉద్యోగులు ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకోవాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో నాలుగు సంఘాల ఉద్యోగులు, ఉద్యోగులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు తీసుకుని న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమురెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి గోట్ల సూర్యకళ. సంయుక్త కార్యదర్శులు జె.ఝాన్సీ రాణి, కటకం జానకీబాయి , దానగల్ల పవన్ కుమార్ తదితరుల ప్రతినిధి బృా ఎందం ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయ తదితర సంఘాల సమస్యల పరిష్కారానికి ఏర్పడిన రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు, రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లను కలిసి వినతిపత్రం సమర్పించారు. .ఇళ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు చెప్పారు. రాష్ట్ర మంత్రులు సానుకూలంగా స్పందించారని వివరించారు. 1991లో నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నాలుగు ప్రధాన ఉద్యోగ సభ్యుల ఇళ్ల స్థళాలు 427 ఎకరాలను కేటాయించగా 4 ఉద్యోగ సంఘాల సొసైటీలు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసుకున్నాయని గుర్తు చేశారు. బీటీఎన్జీవో గచ్చిబౌలి మ్యాక్ హౌసింగ్ సొసైటీ వాటాగా 189.11 ఎకరాలు కేటాయించారని గుర్తు చేశారు. కాగా 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లను నిర్మించుకోలేదనే నెపంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లాక్కుందని తెలిపారు. దీంతో ఉద్యోగ పెన్షనల్లో తీవ్ర అన్యాయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృాఎక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం ప్రతినిధులు కోరుకొండ లక్ష్మణ రావు, పి.కమలాకర్ రావు, ఎం.నర్సయ్య, మహమ్మద్ బేగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృాఎష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కృాఎషి చేస్తానని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు వివరించారు.

## చంపాపేట్ డివిజన్‌లో నూతన బెక్కం ఫ్యాషన్ స్టోర్ ప్రారంభం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్లోని ప్రెస్ కాలనీలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన బెక్కం ఫ్యాషన్ స్టోర్ ప్రారంభోత్సవం జరిగింది. ప్రోప్రైటర్ బెక్కం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగిన స్టోర్ వస్త్ర ప్రేమికులకు సరసమైన ధరలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విచ్చేసిన చంపాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ,చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ లను నిర్వాహకులు బెక్కం లక్ష్మణ్ సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో మెట్టు సంజీవరెడ్డి ,కరీం భాయ్, ఖదీర్, నాగరాజ్ ,శ్రీనివాస్ పటేల్ ,రాంబాబు యాదవ్ ,మనీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సందడి



ఏస్ వీ కే లో సమ్మర్ క్యాంపు ప్రారంభ మైంది.బాలలు సందడి చేశారు :ముషీరాబాద్ మేజర్ న్యూస్

# రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన



- సమస్యల పరిష్కారానికి సులభతరం
- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు



కొందుర్గు, మేజర్ న్యూస్( మే 5) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న రెవెన్యూ సదస్సులకు విశేషంగా స్పందిస్తున్న రైతులు. సోమవారం తాహసిల్దార్ లు రమేష్ కుమార్, జగదీశ్వర్ ల అధ్యక్షతన రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్నగర్ ఆర్డీవో సరిత పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రత్యేక భూభారతి రెవెన్యూ సదస్సులు మండల పరిధిలోని మహదేవ్ పూర్, రేగడిచిలక మర్రి గ్రామాలలో చేపట్టారు. ఈ సదస్సులో నాలుగు విభగాలుగా (1) సహాయ విభాగం, (2) సర్వే విభాగం. (3) రెవిన్యూ రికార్డుల విభాగాలు దరఖాస్తులు స్వీకరించారు. ఇందులో భాగంగా మహాదేవ్ పూర్ గ్రామంలో 10 దరఖాస్తులకు గాను, అందులో 8 దరఖాస్తులకు నోటీసులు ఇచ్చారు. 2 దరఖాస్తులు తిరస్కరణ చేయబడ్డాయి. రెండు దరఖాస్తులకు సర్వే నెంబర్లు (మిస్సింగ్) తొలగింపు కొరకు, మరో రెండు దరఖాస్తులు పెండింగ్ మోటివేషన్, లేదా కోర్టు సంబంధిత దరఖాస్తులు, ఐదు దరఖాస్తులు వారసత్వ విరాసత్ కొరకు, రేగడి చిలుక మరి గ్రామంలో 36 దరఖాస్తులకు గాను 5 దరఖాస్తులు ఇందులో ఎనిమిది నోటీసులు, 25 దరఖాస్తులు తిరస్కరణ చేయడం జరిగింది. ఒక దరఖాస్తు సర్వే నెంబర్ ధ్రువీకరణకు గాను,11(ఞఇఇటనీల్చట) అంగీకరణ దరఖాస్తులు విస్తీర్ణం కొరకు, ఇందులో ఒకటి దరఖాస్తు భూ వర్గీకరణ కొరకు, 4 దరఖాస్తులు పట్టాదారు పేరు మార్పు కొరకు, 4 దరఖాస్తు విరాసత్ కొరకు, ఒక దరఖాస్తు ఖీఅ కొరకు, ఇతరులు 15 దరఖాస్తులు చేసుకున్నారని తాహసిల్దారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మహేందర్ శ్రీనివాస్ రెడ్డి రాజు శ్రీనివాస్ సంతోష పిఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బుచ్చయ్య పంచాయతీ కార్యదర్శి లక్ష్మి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

## డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃజనాభా లెక్కలతో కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కుల గణన నిర్వహించాలన్న ప్రతి పక్షాల డిమాండ్‌కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గిందని కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతించారని డిసిసి అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్‌గౌడ్ తెలిపారు. ఏది ఏమైనా కులగణన ప్రకటన చారిత్రాత్మక రాజకీయ ప్రకటన అని భావించవచ్చన్నారు. భారతదేశంలో కులగణన జరగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రామ్‌మనోహర్ లోహియా లాంటి వారు ఎంతో పోరాడారు అని, కులగణన లేక పోవడం మూలంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో న్యాయం జరుగలేదన్నారు. ఓబిసిల జీవన వ్యవస్థ, ఆర్థిక సరళీకరణ, ప్రపంచీకరణ విధ్వంసం అవుతు వారు జీవించే హక్కులు వ్యగ్యమవుతున్న తరుణంలో ఈ ప్రకటన రావడం ముదాహవం అని బొంగు వెంకటేష్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్, విశ్వ హిందూ పరిషత్ కులగణన ప్రస్తావన వచ్చినపుడల్లా వ్యతిరేకించాయని, ఇపుడు మనస్ఫూర్తిగా అంగీకరిస్తారా లేదా అనేది చూడాలన్నారు. బీహార్, బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో జరగబోయే ఎన్నికల కోసం ఈ ప్రకటన చేశారా అని సాక్షాత్ పార్లమెంట్‌లో బిజెపి ఎంపిలు కులగణన వ్యతిరేకిస్తు మాట్లాడారని ఇది మంచి పద్ధతి కాదని వెంకటేష్‌గౌడ్ అన్నారు.

# సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో రంగారెడ్డి క్రీడాకారుల అత్యుత్తమ ప్రతిభ

- సిల్వర్ మెడల్ సాధించిన హన్సిక, తనీషా, స్నిగ్ధలు
- క్రీడాకారులను సత్కరించిన మల్‌రెడ్డి రాంరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సీనియర్ వుమెన్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ సిల్వర్‌మెడల్ సాదించి నేషనల్ పోటీలకు అర్హత సాదించిన క్రీడాకారిణులకు రాష్ట్ర రోడ్ రవాణా అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ఘనంగా సత్కరించారు. మందమర్రి, ఆదిలాబాద్‌ల ఇటీవల జరిగిన ఛాంపియన్ షిప్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించిన హన్సిక, తనీషా, స్నిగ్ధలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్‌మెడల్ గెలుచుకున్నారు. ఈ విజయంతో వారు ఈనెల 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరిగే నేషనల్ పోటీలకు అర్హత పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి విజేతలను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా నుంచి మహిళల హ్యాండ్ బాల్ లో మెడల్ సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సోలిపురం వెంకట్‌రాంరెడ్డి, కార్యదర్శి తిరుమలరెడ్డి, కోచ్ రణధీర్‌కుమార్, పన్యాల జైపాల్‌రెడ్డి, కార్తీక్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కొత్తూర్ మున్సిపాలిటీ నూతన అధ్యక్షులుగా రణధీర్‌గౌడ్



కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 05): కొత్తూర్ మున్సిపాలిటి బిజెపి నూతన అధ్యక్షులుగా అమడాపురం రణధీర్‌గౌడ్ నియమితులయ్యాడు. ఈమేరకు రణధీర్‌గౌడ్‌కు బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజభూపాల్‌గౌడ్ నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా మున్సిపాలిటి బిజెపి నూతన అధ్యక్షులు రణధీర్‌గౌడ్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి పార్టీ నాయకులందరి సహకారంతో మున్సిపాలిటిలో బిజెపి బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్, నేత నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, బిజెపి షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లె అశోక్‌గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంట్ కో కన్వీనర్ అమడాపురం నర్సింహ్మాగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జనం మెచ్చిన నాయకురాలు సబితమ్మ: ఎస్.కె అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):జనం మెచ్చిన నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి అని జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ అన్నారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైద్ పటేల్, మతిన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మెడల్ స్కూళ్లలో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ : ప్రిన్సిపల్ విష్ణుప్రియ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 05):మోడల్ స్కూళ్లలో 2025-26 సంవత్సరానికి గాను ఇంటర్ మీడియట్ ఆంగ్ల మాధ్యమం ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సులలో చేరడానికి ఈ నెల 5 తేది నుండి 20 వ తేది వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ విష్ణుప్రియ సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రూపులో కేవలం 40 సీట్లు ఉంటాయని, అర్హత కలిగిన విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకుని ఎంపికైన విద్యార్థుల జాబితాను 26న వెబ్‌సెట్‌లో ఉంచుతామని 27 నుంచి 31 వరకు ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. జూన్ 2 నుంచి తరగతులు ప్రారంభమవుతాయిని వెల్లడించారు.విద్యార్థులు హెటీటీపీ// 183.82.97.97 /ఎంఎస్‌టీజీ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 05):మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు పలువురు నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్, కైసర్ బామ్, ఉస్కెమూరి నిరంజన్, లక్ష్మణ్ గౌడ్, జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులతో కలిసి సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.